W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

14-11-2025

## ప్రతి పేదింటికి వెలుగులు తెచ్చే ప్రజా ప్రభుత్వం : మంత్రి పొంగులేటి



09

- మంగాపురం తండా అభివృద్ధికి ?7.65 కోట్లు
- బుద్దారం గ్రామాభివృద్ధికి 12.24 కోట్లు
- సీసీ రోడ్ల శంకుస్థాపన, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రాష్ట్రంలో ప్రతి పేదింటికి వెలుగులు తెచ్చే దిశగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం ఆయన నేలకొండపల్లి మండలంలో పర్యటించి మంగాపురం తండా, బుద్దారం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.



06

# ఇసుక లారీలా అరాచకం

## గంటల తరబడి స్తంభించిన ట్రాఫిక్

- ప్రజల జీవన స్రవంతి నిలిచిపోయింది..!
- విద్యార్థులు, వృద్ధులు, చిన్నారుల నరకయాతన..
- అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం.!



మణుగూరు, మహా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణం నుంచి వరంగల్ వెళ్లే ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్య రోజురోజుకు జట్టిలమవుతోంది. ఇసుక దందా నిర్వాహకులు అధికారుల.. పోలీసుల హెచ్చరికలను ఏ మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న ఇసుక దందాతో గురువారం ఉదయం రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొంది అంటే ట్రాఫిక్ సమస్య ఎంత జటిలమవుతుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. చివరకు అంబులెన్స్ కు సైతం దారి వల్లనే పరిస్థితి నెలకొంది. పాఠశాలకు వెళ్లే చిన్నారులు సైతం సమయం పెంచిపోతుండడంతో సుమారు మూడు నుంచి నాలుగు కిలోమీటర్ల దూరం కాలినడకన పాఠశాలకు చేరుకోవాల్సి వచ్చింది.

### ఇసుక మాఫియా నీడలో విద్యార్థుల ప్రాణాలు

ఇసుక దందా కోసం పిల్లలే బలి అవ్వాలా..? అని తల్లిదండ్రులు కేకలు వేస్తున్నారు. ఉదయం పూట స్కూల్ బస్సులు ముందుకు కదల్లేని పరిస్థితి. గాఢమైన వేడి, ధూళి, పొగమంచులో పాఠశాలను చేరుకునేందుకు చిన్నారులు నడకయాత్రలు చేస్తున్నారు. వృద్ధులు, మహిళలు వాహనాల్లో గంటల తరబడి ఇరుక్కుపోయి నరకయాతన అనుభవిస్తున్నారు. అంటూ ప్రజలు మండిపడుతున్నారు.

### ఇసుక దందాలో ప్రజాప్రతినిధుల అనుచరుల ప్రమేయం..!

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనూ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధుల అనుచర ఘనమే ఇసుక దందాలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికీ ఇసుక అక్రమ దందాపై ఎవరైనా ప్రశ్నిస్తే ప్రశ్నించిన వారిపైనే కేసులు పెట్టడం వేధించడం నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో.. నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ సర్వ సాధారణమైన అని ఆరోపిస్తున్నారు. ఎవరైనా వ్యతిరేకిస్తే కేసులు, బెది రింపులు ఎదురవుతున్నాయంటు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇసుక దందాపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఇసుక దందాలో ఉన్న నాయకులను, అధికారులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.




07

## ఆధార్ ఆపరేటర్లపై డిజిటల్ దొంగల దండయాత్ర

రాత్రిపూట పొద్దుపోయే సమయం నుంచే ఆధార్ కేంద్రాల ఆపరేటర్ల మొబైల్ ఫోన్లకు వరుసగా లాగిన్ ప్రయత్నాల సందేశాలు వస్తుండడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనను సృష్టిస్తోంది. తమ బయోమెట్రిక్ వివరాలను ఉపయోగించి గుర్తు తెలియని వ్యక్తులు పదేపదే లాగిన్‌కు ప్రయత్నిస్తున్నారని చెబుతున్న ఆపరేటర్లు, ఆధార్ భద్రతా వ్యవస్థలపైనే ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. సమస్య తీవ్రతపై ఎన్నిసార్లు ఉన్నతాధి కారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో ఆపరేటర్లలో మరింత భయం వ్యక్తమవుతోంది.



10

## ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేసిన ప్రభుత్వం

తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయులపై కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు సర్వీసులో కొనసాగాలన్నా, ప్రమోషన్లు పొందాలన్నా తప్పనిసరిగా టెట్ అర్హత సాధించాల్సిందే. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో రాష్ట్ర విద్యాశాఖ టెట్ నిబంధనల్లో మార్పులు చేసింది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని అనేక మందిపై ప్రత్యక్ష ప్రభావం చూపనుంది.



04

## పేదలకు అండగా ప్రజా ప్రభుత్వ పాలన

రాష్ట్రంలో నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వ పాలన కొనసాగిస్తుందని రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనిసవారెడ్డి అన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో గురువారం విస్తృతంగా పర్యటించారు. మంగాపురంతండా లో రూ.30 లక్షలతో, బుద్ధారంలో 15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల కు శంఖుస్థాపన చేశారు. నేలకొండపల్లి తహశీల్దార్ కార్యాలయంలో 58 మంది లబ్దిదారులకు రూ.20.29 లక్షలను విలువ గల సీఎంఆర్ఎప్ "చెక్కులను అందించారు.

# ఖమ్మం ఉగ్ర మూలాలపై పాలకుల నిర్లక్ష్యం!

## ముగ్గురు మంత్రులు ఉన్నా జిల్లాలో భద్రతా శూన్యం!

- పాతబస్తీగా ఖమ్మం..రోహింగ్యాలకు ఆశ్రయం, పరాయి దేశాలకు సమాచారం
- ఉగ్రవాదంపై గళమెత్తితే అణచివేత ధోరణి
- ప్రగతి కుంటుబడింది, ఉగ్రవాదం పెరుగుతోంది
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ పాలనపై నెల్లూరి కోటేశ్వరరావు సంచలన విమర్శలు!



**ఖమ్మం, మహా:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల మత్తులో మునిగి తేలుతూ, ప్రజల భద్రతను పూర్తిగా విస్మరించింది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా జరిగిన ఉగ్రదాడుల మూలాలు ఖమ్మం నగరంలో ఉండటం అత్యంత బాధాకరం, ఆందోళనకరం అని భారతీయ జనతా పార్టీ (బిజెపి) జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన ప్రారంభమైన నాటి నుంచి ఖమ్మం నగరం స్లీపర్ సెల్స్ కార్యకలాపాలకు కేంద్రంగా మారుతోందని, ఈ నిర్లక్ష్యం వల్ల భవిష్యత్తులో ఈ నగరం హైదరాబాద్ పాతబస్తీ మాదిరిగా ఉగ్ర అడ్డాగా మారే ప్రమాదం ఉందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ సున్నితమైన అంశాన్ని గతంలో అధికారులకు, కాంగ్రెస్ నేతలకు ఫిర్యాదు చేసినా, వారు పెడచెవిన పెట్టారని కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యంగా ఖమ్మం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు, తక్షణమే తమ కమిషన్ల మత్తులోంచి మేల్కొని, ప్రజల భద్రత అనే వాస్తవంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన హితవు పలికారు.

### ఉగ్ర మూలాలపై పాలకుల మౌనం...

దేశంలో ఇటీవల జరిగిన పలు ఉగ్రవాద ఘటనలకు సంబంధించిన మూలాలు ఖమ్మం నగరంలో ఉన్నాయనే నిఘా వర్గాల హెచ్చరికలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడంపై కోటేశ్వరరావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలన ప్రారంభమైన దగ్గర నుంచీ ఖమ్మం నగరంలో స్లీపర్ సెల్స్ యాక్టివిటీ పెరిగిందనే ఆరోపణలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం నిఘా వైఫల్యాన్ని ఒప్పుకోవట్లేదు. ఇక్కడ ఉన్న కొందరు వ్యక్తులు రోహింగ్యాలకు ఆశ్రయం కల్పించడం వల్ల, ఇక్కడ జరుగుతున్న కీలక సమాచారం పరాయి దేశాలకు చేరిపోయే ప్రమాదం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు సంబంధించిన వ్యక్తులు ఖమ్మంలో యథేచ్ఛగా తిరుగుతున్నా పట్టించుకోకపోవడం, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే ప్రాధాన్యత ఇవ్వడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో దొంగల సత్యనారాయణ, గుత్తా వెంకటేశ్వర్లు ,నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, వీరెల్లి రాజేషు, బండారి నరేష్ ,సుదర్శన్ మిశ్రా, రవి రాథోడ్ ,రజినీ రెడ్డి , కృష్ణారావు, సురేందర్ రెడ్డి, సైదేశ్వర్ రావు, రవి గౌడ్, నెల్లూరి బెనర్జీ, బోయినపల్లి సురేష్ , సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ముగ్గురు మంత్రులు ఉన్నా శూన్యం

ప్రధానంగా, ఈ జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు రాష్ట్ర ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, జిల్లాలో అభివృద్ధి కుంటుబడింది అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా, రాష్ట్రంలో చెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించలేకపోయిందని, దీనికి మంత్రుల నిర్లక్ష్యం మరియు కమిషన్లపై ఉన్న అత్యధిక దృష్టినే కారణమని ఆయన ఎత్తిచూపారు. మంత్రులు తమ సమయాన్ని జిల్లా అభివృద్ధిపై కాకుండా, వ్యక్తిగత ప్రయోజనాలపైనే కేంద్రీకరిస్తున్నారని ఆయన ఆరోపించారు.

### ప్రశ్నిస్తే కేసులు పెట్టడం పరిపాటి...

ఉగ్రవాదం వంటి అత్యంత సున్నితమైన, ముఖ్యమైన విషయంపై భారతీయ జనతా పార్టీ నాయకత్వం కాంగ్రెస్ పాలకులను ప్రశ్నించినప్పుడు, విమర్శలకు సమాధానం చెప్పడానికి బదులుగా, కేసులు పెట్టడం పరిపాటిగా మారిందని కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షం గళాన్ని అణచివేయాలని చూసే ధోరణి ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఆయన అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఉగ్ర మూలాలపై దృష్టి సారించి, ఖమ్మం భద్రతకు కట్టుబడి ఉండాలని, లేనిపక్షంలో బీజేపీ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతుందని ఆయన హెచ్చరించారు.

## గ్రామ అభివృద్ధికి అధికార యంత్రాంగం ముందుండాలి



**కామేపల్లి, మహా:** మండల పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధికి పక్క ప్రణాళికలు తయారు చేసుకొని ముందుండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీందర్ అన్నారు, గురువారం మండల పరిషత్ కార్యాలయం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిసిబ్బంది, పేసా మొబైలైజర్ లతో గ్రామ అభివృద్ధి ప్రణాళికలపై రివ్యూ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి పనులపై రహదారులు ఇతర పనులపై ప్రణాళిక చేపట్టాలని తెలిపారు, ఇంటి పన్ను పెండింగ్ లేకుండా ప్రజలు కట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు, గ్రామాలలో నర్సరీల నిర్వహణపై జాగ్రత్తలు పాటించాలని కోరారు, ఇందిరమ్మ బిల్లులపై సమీక్షించి లబ్ధిదారుల బిల్లులు పెండింగ్ లేకుండా శ్రద్ధ చూపాలని తెలిపారు, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవలందించాలని కోరారు ఈ కార్యక్రమంలో, ఏపీవో శ్రీ రాణి, ఈ సి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, పీసా మొబిలైజర్లు తదితరులు పాల్గొన్నారు

## గ్యాస్ సిలిండర్ ఉపయోగించే విధానంపై అవగాహన



**పినపాక,మహా:** ఫైర్ ఎగ్జాస్టింగ్ గ్యాస్ సిలిండర్ ఆపద సమయంలో ఉపయోగించే విధానంపై పినపాక ఫైర్ స్టేషన్ సిబ్బంది గురువారం షాపు యజమానులకు అవగాహన కల్పించారు. పినపాక ఫైర్ స్టేషన్ ఎస్ఐ పి.వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఫైర్ ఎగ్జాస్టింగ్ గ్యాస్ సిలిండర్లు అనేవి అగ్నిని త్వరగా సమర్థవంతంగా ఆర్పివేయడానికి ఉపయోగించే ప్రత్యేక పరికరాలు అని తెలిపారు. ఇవి నీటి తో ఆర్పే వాటి కంటే భిన్నంగా పనిచేస్తాయని , ప్రత్యేకించి సున్నితమైన ఎలక్ట్రానిక్ పరికరాలు లేదా దహనశీల ద్రవాలు పెట్రోల్,డీజిల్ పంపులు, ఉన్న ప్రదేశాలలో మంటలు చెలరేగినప్పుడు వాటిని ఆర్పడానికి ఉపయోగపడతాయి అని అన్నారు. ఈ సందర్భంగా పలువురికి ప్రత్యక్షంగా ఫైర్ ఎగ్జాస్టింగ్ గ్యాస్ సిలిండర్ ని అగ్ని సంభవించినప్పుడు ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా చూపెట్టారు. ఈ కార్యక్రమంలో పినపాక ఫైర్ స్టేషన్ సిబ్బంది,ఎల్ ఎఫ్ భాస్కర్,ఫైర్ మెన్ ఎన్ అజయ్ కుమార్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ధోరణిపై మణుగూరు బార్ అసోసియేషన్ ఆగ్రహం

**న్యాయవాది అనిల్ కు సంఘీభావం.. కోర్టు విధుల బహిష్కరణ**

**మణుగూరు, మహా:** నిర్మల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయవాది వాహనంపై పోలీసులు ప్రదర్శించిన విపరీత ధోరణి పట్ల మణుగూరు బార్ అసోసియేషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అసోసియేషన్ న్యాయవాదులు గురువారం కోర్టు విధులకు దూరంగా ఉండి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. కక్షిధారుని కోర్టులో ప్రవేశపెట్టే క్రమంలో తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్న న్యాయవాదిని అడ్డుకోవడంతోపాటు, యూనిఫాంను చూసుకొని న్యాయవాది వాహనాన్ని ధ్వంసం చేసి, భయానక వాతావరణం సృష్టించడం దారుణమన్నారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే చట్టాన్ని ఉల్లంఘించడం దారుణమని, న్యాయవాదులను అవమానపరచడం అసహ్యకరమని బార్ అసోసియేషన్ పేర్కొంది. పోలీసులను ప్రశ్నించిన న్యాయవాది పి అనిల్ ను అవమానపరిచిన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మణుగూరు బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్దం శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు చిర్ర రవికుమార్, కందిమల్ల నరసింహారావు, నగేష్ కుమార్, జాడి చొక్కయ, మేదరమెట్ల శ్రీనివాసరావు, మధు, అంకం సర్వేశ్వరరావు, అశోక్, సావిత్రి, సరస్వతి, సునీత, రమేష్, బిక్కసాని శ్రీనివాస్ తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

# మాకు న్యాయం చేయండి సారు

**అనర్హులకు ఉద్యోగాలు కేటాయించిన వైనం.. అత్యుత్సాహం ప్రదర్శించిన ఎంఈఓ**

**టేకులపల్లి - మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 29 ప్రీ ప్రైమరీ స్కూల్స్ పోస్టులను టేకులపల్లి మండలం స్టేషన్ తలకలపూడి గ్రామం స్కూల్ లో ఇంటర్ మెరిట్ మార్కుల ప్రకారం అర్హులకు కేటాయించాల్సిన ఉద్యోగాలను అనర్హులు కేటాయించారని బాధితులు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ... టేకులపల్లి ఎంఈఓ స్టేషన్ తలకలపూడి స్కూల్ హెచ్ఎం అత్యుత్సాహంతో ఇల్లందు ఎమ్మెల్యే సతీమణి ఒత్తిడి మేరకు అన్హూరులకు కేటాయించిన ఎంఈఓ ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి డీఈవో దృష్టికి తీసుకెళ్లిన బాధితులకు ఎలాంటి న్యాయం జరగడం లేదని బాధితులు వాపోతున్నారు ప్రభుత్వ గైడ్లైన్స్ ప్రకారం ఉద్యోగాలకు అప్లై చేసుకునేవారు ఆ గ్రామపంచాయతీ ఆ ఊరి వారై ఉండాలి పరిధి ఇంటర్ మార్కులు మెరిట్ ఉద్యోగాలలో తీసుకోవాలి గాని ఇవి ఏవి పాటించకుండా ప్రలోభాలకు లొంగి ఎంఈఓ అత్యుత్సాహం ప్రదర్శించి నేను రూల్ ప్రకారం చేస్తున్నాను అంటూ తిరిగి అర్హులతో



వాదిస్తున్నారు ఇప్పటికైనా మాకు న్యాయం జరిగేలా చూడగలరు అంటూ అధికారులకు మొరపెట్టుకుంటున్నారు

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిగా డాక్టర్ రామారావు బాధ్యతలు స్వీకరణ



**ఖమ్మం,మహా:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు కొత్త అధికారి గా నియమితులైన డాక్టర్ దానలకోట రామారావు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పూర్వ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి సమక్షంలో జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసి బాధ్యతలు చేపట్టారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో చేరిన డాక్టర్ రామారావును సిబ్బంది స్వాగతించి కార్యాలయ విధానాలు, ప్రస్తుత కార్యక్రమాలు, కొనసాగుతున్న ఆరోగ్య పరిరక్షణ చర్యలు తదితర విషయాలను వివరించారు. ప్రజారోగ్య రంగంలో కొనసాగుతున్న పనులను సమీక్షించి, జిల్లా ఆరోగ్య సేవలను ఇంకా బలోపేతం చేయడానికి కృషి చేస్తానని డాక్టర్ రామారావు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెండు రోజుల డిఎంహెచ్ఓల వర్క్‌షాప్‌లో ఖమ్మం జిల్లా తరఫున పాల్గొన్న ఆయన, జిల్లాలో అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలు, జాతీయ ఆరోగ్య మిషన్ పథకాలు, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణ వంటి అంశాలపై జరిగిన చర్చల్లో పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి ఆరోగ్య కార్యక్రమాలపై స్పష్టమైన దిశానిర్దేశాలు మరొకసారి అందించిన ఈ సమావేశం జిల్లా పనితీరుకు మేలు చేస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.



# విస్తృత తనిఖీలతో చట్ట వ్యతిరేఖ కార్యాకాలాపాల కట్టడి

**ఖమ్మం,మహా:** నేరాల నియంత్రణ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్ యంత్రాంగం పోలీస్ కమిషనరేట్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేస్తేనే నేరాలు, దొంగతనాలు నియంత్రణలో వుంటాయన్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అవసరం లేకున్న అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతున్న అనుమానిత వ్యక్తులు, వాహనాలు తారసపడితే వాటి గురించి పూర్తి వివరాలను సేకరించి సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తున్నారు.అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణా,పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు.



# ప్రమాద బాధితునికి పరామర్శ

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం చింతలపాడు గ్రామానికి చెందిన వాంకుడోత్ రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలయ్యాడు. అతనిని బీఆర్ఎస్ కారేపల్లి మండల మాజీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ ప్రధాన అనుచరుడు అజ్మీర వీరన్న గురువారం పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే ఆదేశాలతో ఆయన చింతలపాడు వెళ్లి రేష్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానికులు బాదావత్ అనిల్ ,వాంకుడోత్ పూర్ణ, ప్రశాంత్, సతీష్, హరిప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప పీఠానికి కలశ పాత్రలు

కారేపల్లి, మహా : కారేపల్లి గంగమ్మతల్లి కమ్యూనిటీ హాల్ అయ్యప్ప పీఠానికి దాతలు కలశ పాత్రలను గురువారం అందజేశారు. ఓరుగంటి రాజు దంపతులు అయ్యప్ప పీఠంలో పూజలకు అవసరమైన ఐదు రాగి పాత్రలను పీఠం గురుస్వాములకు అందజేశారు. దాతలను గురుస్వాములు దీవించి తీర్థాప్రసాదాలు అందజేశారు. అయ్యప్ప దీక్షాదారులకు అల్పాహారాన్ని కారేపల్లికి చెందిన యర్ర సాయి అందజేశారు. ఈకార్యక్రమంలో పీఠం గురు స్వాములు పాలిక సారయ్య, గుగులోత్ రాందాస్, పాలిక శ్రీనివాస్, సంగు సాయి, కేతుమళ్ల శ్రీనివాస్, కనక వరప్రసాద్, దంతాల వెంకటేశ్వర్లు, పాలిక రమేష్, కట్ట రమేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# మత్స్యకారులను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- పేదల పక్షపాతిగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుంది.. రాష్ట్ర రెవెన్యూ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- 15 రోజులలో మీడియం, ప్రధాన రిజర్వాయర్లలో రొయ్య పిల్లల విడుదలకు చర్యలు
- కూసుమంచి మండలంలో పర్యటించి పాలేరు రిజర్వాయర్ లో చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి పొంగులేటి







**కూసుమంచి, మహా:** మత్స్యకారుల సంక్షేమ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పేదల పక్షపాతిగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామంలోని పాలేరు రిజర్వాయర్ లో గురువారం చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి 22 నెలల సమయం గడిచిందని, మన పాలనలో పేదలు భరోసాతో తల ఎత్తుకొని తిరిగే విధంగా పాలన సాగిస్తుందని అన్నారు. పేద ప్రజలకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నదని, అందులో భాగంగా మత్స్యకార సోదరులకు ఉపయోగపడే విధంగా నీటి వనరులలో ఉచితంగా చేప పిల్లలను విడుదల చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అతి పెద్ద ప్రాజెక్టు పాలేరు రిజర్వాయర్ లో 2 సార్లు చేప పిల్లలను విడుదల చేశామని, మత్స్యకారుల విజ్ఞప్తి మేరకు ఈ సంవత్సరం రాబోయే 15 రోజులలో పెద్ద సైజ్ గల రొయ్య పిల్లలను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 101 మీడియం, మేజర్ రిజర్వాయర్లలో విడుదల చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఆర్భాటాలకు పోకుండా నిధులను పొదుపుగా ప్రజా సంక్షేమం కోసం మాత్రమే ప్రభుత్వం వాడుతుందని మంత్రి తెలిపారు. పేదల పక్షపాతిగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ చేప పిల్లలు విడుదల చేస్తున్న సమయంలో మత్స్యకారులు ముఖాలలో ఆనందం చూస్తే చాలా సంతృప్తి కలిగిందని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు రిజర్వాయర్లలో రొయ్య పిల్లలను విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తామని అన్నారు. అనంతరం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో 90 మంది లబ్ధిదారులకు 37 లక్షల 97 వేల 500 రూపాయల సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయి కుమార్, ఖమ్మం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కూసుమంచి మండల తహసిల్దార్ రవి కుమార్, ఎంపిడిఓ, ప్రజా ప్రతినిధులు, మత్స్యకార సంఘం నాయకులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా ప్రజా ప్రభుత్వ పాలన

**నేలకొండపల్లి, మహా:** రాష్ట్రంలో నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వ పాలన కొనసాగిస్తుందని రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనిసవారెడ్డి అన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో గురువారం విస్తృతంగా పర్యటించారు. మంగాపురంతండా లో రూ.30 లక్షలతో, బుద్ధారంలో 15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల కు శంఖుస్థాపన చేశారు. నేలకొండపల్లి తహశీల్దార్ కార్యాలయంలో 58 మంది లబ్దిదారులకు రూ.20.29 లక్షలను విలువ గల సీఎంఆర్ఎఫ్ "చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... గత 20, నెలలోనే మంగాపురంలో 57 లక్షలతో సీసీ రోడ్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మంగాపురం నుంచి నాచేపల్లి వరకు రూ.4.50 కోట్లతో బీటీ "రోడ్లు పనులు చేస్తున్నట్లు తెలిపారు. రాయగూడెం నుంచి మంగాపురం వరకు 2.22 కోట్లతో రోడ్డు పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. 22 నెలల కాలంలో మంగాపురంతండా లో రూ.7.65 కోట్లు, పనులు వేగవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. బుద్ధారంలో గ్రామంలో 22 నెలల కాలంలో రూ.12 కోట్ల తో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. రెండు లక్షల వరకు పంట రుణాలు పూర్తిగా మాఫీ చేసినట్లు తెలిపారు. రైతుల కు మద్దతు ధర తో పాటు రూ.500 బోనస్, రైతు భరోసా కింద రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. ఉచిత విద్యుత్. సన్నబియ్యం. నూతన రేషన్ కార్డులు వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. పేదలకు సొంతింటి కల ప్రజా ప్రభుత్వం మొదట విడత లో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తామని పేర్కోన్నారు. విద్య, వైద్య రంగం కు పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మేల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రమేష్, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, నల్లాని మల్లిఖార్జునావు. భద్రయ్య, అంజిని, గోబ్రియా నాయక్, కడియాల నరేష్. పాకనాటి కన్నారెడ్డి. కొమ్మినేని విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ధర్మపోరాటం

## 42 శాతం రిజర్వేషన్లకై.. ఒక్కటైన బీసీ సంఘాలు..!

## మణుగూరులో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో దీక్ష..




**మణుగూరు, మహా:** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం మణుగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్షను నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ పిలుపు మేరకు ఈ దీక్షకు బిసి సంఘాలతో పాటు సిపిఐ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించాయి. బిసి నాయకులు బుర్ర సోమేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ దీక్ష శిబిరంలో బీసీ సంఘాల నేతలు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావాన్ని ప్రకటించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, శివ సైదులు తదితర నాయకులు శిబిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని తెలిపారు. అదేవిధంగా మాల మహానాడు నాయకులు శిబిరాన్ని సందర్శించి దీక్షలో కూర్చున్న బీసీ నేతలకు తమ మద్దతును ప్రకటించారు. బీసీల ధర్మపోరాటం సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన బీసీ సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించి కార్యక్రమాన్ని నిర్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం నాయకులు వలసాల వెంకట రామారావు, గాండ్ల సురేష్ లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభా దాదాపు 60 శాతం ఉన్నప్పటికీ వారికి తగిన రిజర్వేషన్లు లేవని, విద్య, ఉపాధి, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించడం పూర్తిగా న్యాయబద్ధమైన డిమాండ్ అని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఉభయ సభల్లో చట్టం చేసి, బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో పొందుపరచాలని కోరారు. బీసీ జేఏసీ పిలుపును సమర్థిస్తూ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు దీక్ష స్థలంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీసీల హక్కుల కోసం ఏకమై పోరాడే సమయం ఆసన్నమైనదని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. జేఏసీ ఆధ్వర్యంలో బీసీ సంఘాలు తలపెట్టిన ధర్మ పోరాట దీక్ష శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ హాజరై నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీసీలకు న్యాయమైన రిజర్వేషన్ ఇవ్వకపోతే సామాజిక న్యాయం సాధ్యం కాదన్నారు. బీసీ హక్కుల సాధన కోసం సిపిఐ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సోమేశ్వర గౌడ్, జిల్లా నాయకులు పెనుగొండ సాంబ, పోట్ల ముత్తయ్య, భువనగిరి శివ సైదులు, మిరియాల భాస్కర్, తోట రమేష్, మీసాల దుర్గారావు, బాసెట్టి కవిత తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు పెనుగొండ సాంబశివరావు, పద్దుల వీరబాబు, గుర్రం శ్రీనివాస్ మధు, పొదిల వీరభద్రం, బీసీ సంక్షేమ సంఘంమహిళా మండలి అధ్యక్షురాలు మా శెట్టి కవిత ప్రధాన కార్యదర్శి బింగి రమాదేవి కోశాధికారి శిరీష గౌరవాధ్యక్షురాలు జయమ్మ. విజయమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని బీసీ సంఘాల జేఏసీ నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు మాల మహానాడు నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ప్రభుత్వ పాఠశాలలో పీటీఎం సమావేశాలు

**నేలకొండపల్లి, మహా:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు.... బడికి వస్తున్నారా లేదా... ఆరి ప్రవర్తన ఎలా ఉంది... చదువుల్లో ప్రగతి ఎలా ఉంది తమ పరంగా ఏమీ చేయాలి అనే విషయాలు తెలుసుకునేందుకు తల్లిదండ్రులకు అవగాహాన కల్పించేందుకు పేరెంట్స్ టీచర్ మీటింగ్ (పీటీఎం) లను శుక్రవారం ఏర్పాటు చేయాలని విద్యా శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు పీటీయం సమావేశాలను పరిశీలించేందుకు రాష్ట్ర స్థాయి బృందాలు పాఠశాలలను తనీఖీ చేయనున్నారు. ఈసమావేశం కు విద్యార్థులు తల్లిదండ్రులు నూరు శాతం హజరైయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతీ నెలా మూడో శనివారం జరిగే పీటీయం సమావేశం నిర్వహిస్తారు. గతంలో జిల్లాలో పలు చోట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ చూపి అహ్వాన ప్రతాలు అందించి చేతులు దులుపుకున్నారు. వివిధ కారణాల వలన తల్లిదండ్రులు చాలా వరకు హజరు కావటం లేదు. జిల్లాలో పలు చోట్ల కనీసం 10 శాతం కూడ హజరు కావటం లేదు. దీంతో మొక్కుబడి గా సమావేశాలు నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు-814, ప్రాథమికొన్నత పాఠశాలలు-191, ఉన్నత పాఠశాలలు-112 మొత్తం 1217 పాఠశాలలో శుక్రవారం పీటీఎం సమావేశాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.

# విద్యార్థులకు టీషర్టు, ప్యాంట్లు వితరణ

**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం గాదెపాడు ప్రాథమికొన్నత పాఠశాల విద్యార్థులకు దాతల సహకారంతో టీషర్టు, ప్యాంట్లు, ఐడీ కార్డులను గురువారం వితరణ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ నేత బానోత్ మంగీలాల్ మిత్రబృందం మను, తఅప్తేష్ షా, జయసుధ ల ఆర్థికసాయంతో విద్యార్థులకు డ్రస్‌లను కాంప్లెక్స్ హెచ్ఎం శారథ చేతుల మీదిగా విద్యార్థులకు అందడేశారు. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు నభ్యసిస్తారని వారు ఆర్థికంగా వెనబాటు ఉంటారే తప్ప, విజ్ఞానం, నైపుణ్యాలలో వెనకబాటు లేరని తలంచి దాతలు విద్యార్థులకు కావల్సి డ్రస్, ఐడి కార్డులను అందించారని యూటిఎఫ్ మండల కార్యదర్శి బానోత్ మంగీలాల్ తెలిపారు. ఇటివలే మిత్రులు కలిసి పాఠశాలకు మైక్, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేసినట్లు తెలిపారు. ఈసందర్బంగా జరిగిన కార్యక్రమంలో ఎంఈవో దుగ్గిరాల జయరాజు, దాతలు మను, తఅప్తేష్ షా,జయసుధలతో పాటు దానికి కృషి చేసిన మంగీలాల్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు కేవీ. కఅష్ణారావు, ఎటుకూరి నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు వేముల రాముర్తి, కేలోత్ సూర్యకుమార్, గడిపర్తి వీరభద్రరావు, భూక్యా రంజిత్ కుమార్, ఉపాధ్యాయులు బీ.బిక్కు, జీ. కిషన్, మురళి, కృష్ణవేణి, సీఆర్‌పీ పరమేష్, అంగన్వాడీ టీచర్ రాణెమ్మ తదితరులు పాల్గొన్నారు.




# అమ్మానాన్నలే నిజమైన దేవుళ్ళు

## గురువుల పట్ల ఎల్లప్పుడూ మర్యాదగా ప్రవర్తించాలి

**రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**చదువుతో పాటు మంచి విలువలు కలిగి ఉండాలి**

**కూసుమంచి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రభుత్వ పాఠశాల పిల్లలకు నిర్వహించిన వ్యక్తిగత నైపుణ్యాభివృద్ధి తరగతులు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి**





**కూసుమంచి, నవంబర్ -13, మహా:** అమ్మానాన్నలు, గురువుల పట్ల ఎల్లప్పుడూ మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఇన్ స్పైర్ అండ్ ఇగ్నేట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు గురువారం నిర్వహించిన వ్యక్తిగత నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రంజిత్ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన నైపుణ్య అభివృద్ధి శిక్షణకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వజ్రం కూడా సానపెడితే విలువ తెలుస్తుందని, అదే విధంగా తల్లిదండ్రుల, గురువుల మీద మనకు ఉన్న ప్రేమ గుర్తుకు వచ్చేలా, మనలోనీ భావోద్వేగాలను రంజిత్ బృందం తట్టి లేపారని అన్నారు. అమ్మ నాన్నల ప్రేమ చాలా గొప్పదని, మనం గురువులకు ఇవ్వాల్సిన గౌరవాన్ని రంజిత్ చాలా చక్కగా వివరించారని, ఇదే రితీలో పాలేరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు. రంజిత్ బృందం అందించే కాన్సెప్ట్ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు ముఖ్యమంత్రితో కూడా చర్చిస్తానని మంత్రి పేర్కొన్నారు. మనల్ని నిస్వార్థంగా ప్రేమించేది అమ్మ నాన్న, గురువులు మాత్రమేనని మంత్రి తెలిపారు. నేడు విద్యాసంస్థల్లో అనేకమంది పిల్లలు, యువకులు డ్రగ్స్ ఇతర చెడు అలవాట్లకు బానిసలు అవుతున్నారని, డ్రగ్స్ భూతం నిర్మూలనకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని, పిల్లలు చెడు అలవాట్ల వైపు ఎట్టి పరిస్థితిలో చూడవద్దని మంత్రి సూచించారు. అమ్మా నాన్నలు మన మీద పెట్టుకున్న ఆశలను గుర్తు చేసుకుంటూ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యసాధనకు విద్యార్థులు కృషి చేయాలని మంత్రి సూచించారు. భవిష్యత్తులో ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తల్లిదండ్రులు మనపై పెట్టుకున్న నమ్మకం నిలబెట్టుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మానవతా విలువలు,



మనుషులలో సున్నితత్వం మేల్కొల్పాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం సఫలీకృతమైందని అన్నారు. కెరియర్లో పెద్ద స్థాయికి చేరుకోవడం ఎంత ముఖ్యమో మనం అందరం మనుషులుగా విలువలతో జీవించడం అంతే ముఖ్యమని అన్నారు. మంచి సామర్థ్యం గల యువత చెడు మార్గంలో ప్రయాణించడం వల్ల వినాశనం వైపు వెళ్తున్నారని అదనపు కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. చదువుతో పాటు మంచి విలువలు, సంస్కారం కలిగి ఉండటం చాలా కీలకమని అన్నారు. అనంతరం పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జూనియర్ కళాశాలలో చదువుతున్న 34మంది బాలికలకు మంత్రివర్యులు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఎంఈఓ., పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక లారీలు అరాచకం

- గంటల తరబడి స్తంభించిన ట్రాఫిక్..
- ప్రజల జీవన స్రవంతి నిలిచిపోయింది..!
- విద్యార్థులు, వృద్ధులు, చిన్నారుల నరకయాతన..
- అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం.!





**మణుగూరు,మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణం నుంచి వరంగల్ వెళ్లే ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు జట్టిలమవుతోంది. ఇసుక దందా నిర్వాహకులు అధికారుల.. పోలీసుల హెచ్చరికలను ఏ మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న ఇసుక దందాతో గురువారం ఉదయం రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొంది అంటే ట్రాఫిక్ సమస్య ఎంత జటిలమవుతుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. చివరకు అంబులెన్స్ కు సైతం దారి వల్లనే పరిస్థితి నెలకొంది. పాఠశాలకు వెళ్లే చిన్నారులు సైతం సమయం పెంచిపోతుండడంతో సుమారు మూడు నుంచి నాలుగు కిలోమీటర్ల దూరం కాలినడకన పాఠశాలకు చేరుకోవాల్సి వచ్చింది. ఓవైపు ఎండ మరోవైపు రణగుణ శబ్దాల నడుమ వాహనాల్లోని చిన్నారులు వృద్ధులు ఊపిరి ఆడక సతమతమయ్యారు. మణుగూరు నుండి వరంగల్ జిల్లా రాజుపేట వరకూ ప్రతిరోజు ఇదే పరిస్థితి నెలకొంటుందని.. ఇదే నరకయాతన అనుభవించాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. మణుగూరు సిఎస్పి కాటా వద్ద లారీ అసోసియేషన్ డ్రైవర్ల అసోసియేషన్ భవనాలు ఉండడంతో అక్కడే పెద్ద ఎత్తున రహదారులపైనే లారీలు నిలిపి ఉంచుతున్నారు. దీంతో ఆ ప్రాంతం ప్రధాన రహదారి అన్న విషయమే మరిచిపోయి లారీ పార్కింగ్ మైదానంగా తలపిస్తోందంటే అతిశయోక్తి కాదు. వందల సంఖ్యలో నిలిచిన ఇసుక లారీలు ప్రధాన రహదారిని పూర్తిగా మూసేశాయి. గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌తో ప్రజలు బస్సుల్లో, ఆటోల్లో చిక్కుకుపోతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు నడక మార్గమే ఏకైక దారిగా మారింది. దీంతో ఈ పరిస్థితి ఇంకా ఎన్నాళ్లు భరించాల్సి ఉంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఇసుక మాఫియా నీడలో విద్యార్థుల ప్రాణాలు..

ఇసుక దందా కోసం పిల్లలే బలి అవ్వాలా..? అని తల్లిదండ్రులు కేకలు వేస్తున్నారు. ఉదయం పూట స్కూల్ బస్సులు ముందుకు కదల్లేని పరిస్థితి. గాఢమైన వేడి, ధూళి, పొగమంచులో పాఠశాలను చేరుకునేందుకు చిన్నారులు నడకయాత్రలు చేస్తున్నారు. వృద్ధులు, మహిళలు వాహనాల్లో గంటల తరబడి ఇరుక్కుపోయి నరకయాతన అనుభవిస్తున్నారు. అంటూ ప్రజలు మండిపడుతున్నారు.

## ఎవరి అనుమతితో..? రహదారిపై లారీలు

మణుగూరు సి ఎస్ పి కాటా నుండి మొదలు వరంగల్ రాజుపేట వరకు ప్రధాన రహదారిపై ఇసుక లారీలను ఎవరి అనుమతితో పార్కింగ్ చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రధాన రహదారిపై ఇలా పార్కింగ్ అనుమతించిన వారు ఎవరు..? ట్రాఫిక్ పోలీసులు, ఆర్‌టీఏ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు అందరూ ఈ సమస్యపై ఎందుకు మౌనం వహిస్తున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇసుక దందాలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారుల ప్రమేయం ఏ మేరకు ఉంది అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇసుక నిర్వాహకులకు కొమ్ముకాసే పద్ధతిని మానుకొని ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఇసుక దందాలో ప్రజాప్రతినిధుల అనుచరుల ప్రమేయం..!

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనూ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధుల అనుచర ఘనమే ఇసుక దందాలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికీ ఇసుక అక్రమ దందాపై ఎవరైనా ప్రశ్నిస్తే ప్రశ్నించిన వారిపైనే కేసులు పెట్టడం వేధించడం నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో.. నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ సర్వ సాధారణమైన అని ఆరోపిస్తున్నారు. ఎవరైనా వ్యతిరేకిస్తే కేసులు, బెదిరింపులు ఎదురవుతున్నాయంటు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక దందాపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఇసుక దందాలో ఉన్న నాయకులను, అధికారులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## పట్టించుకోని పోలీస్ శాఖ హెచ్చరికలు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సబ్ డివిజన్ లో జరుగుతున్న ఇసుక మాఫియాపై పోలీస్ శాఖ హెచ్చరించినా.. అక్రమ దండ ఏమాత్రం తగ్గలేదన్న విమర్శలు వినిపిస్తున్నయీ. నడి రోడ్డు మీదే వందల లారీలు నిలిపేయడం, ట్రాఫిక్ డైవర్షన్‌కి కూడా మార్గం లేకుండా చేయడం ఇసుక దందా నిర్వాహకులకు దినచర్యగా మారింది. ప్రజల భద్రత కంటే దందాకు ప్రాధాన్యం ఇచ్చే వ్యవస్థ పట్ల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు, విద్యార్థి సంఘాలు, కార్మికులు ఏకకంఠంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. ఇసుక లారీ పార్కింగ్‌పై తక్షణ నిషేధం విధించాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోని రహదారి విస్తరణ పనులు తక్షణమే ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆధార్ ఆపరేటర్లపై డిజిటల్ దొంగల దండయాత్ర

- బయోమెట్రిక్ భద్రతను కుదిపిన రాత్రి దాడులు
- లాగిన్ దాడులతో ఆధార్ ఆపరేటర్లకు నిద్ర కరువు!
- ఫేక్ ఆధార్లకు తెరుచుకున్న డోర్ ప్రమాదంలో బయోమెట్రిక్‌లు

**ఖమ్మం బ్యూరో, మహా:** రాత్రిపూట పొద్దుపోయే సమయం నుంచే ఆధార్ కేంద్రాల ఆపరేటర్ల మొబైల్ ఫోన్లకు వరుసగా లాగిన్ ప్రయత్నాల సందేశాలు వస్తుండడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనను సృష్టిస్తోంది. తమ బయోమెట్రిక్ వివరాలను ఉపయోగించి గుర్తు తెలియని వ్యక్తులు పదేపదే లాగిన్‌కు ప్రయత్నిస్తున్నారని చెబుతున్న ఆపరేటర్లు, ఆధార్ భద్రతా వ్యవస్థలపైనే ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. సమస్య తీవ్రతపై ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో ఆపరేటర్లలో మరింత భయం వ్యక్తమవుతోంది.




## ఆధార్ ఆపరేటర్ల లాగిన్‌లపై అర్ధరాత్రి భయాందోళనలు

ఆధార్ సేవలను అందించే ఆపరేటర్లు ఇటీవల అర్ధరాత్రి దాటిన సమయం నుంచి తెల్లవారుజాము వరకూ పదుల సంఖ్యలో లాగిన్ ప్రయత్నాల సందేశాలు అందుకుంటున్నారు. సాధారణంగా ప్రతి లాగిన్‌కు ఒకే ఒక ధృవీకరణ సందేశం వస్తుంది. కానీ ఇప్పుడు ఒక్క రాత్రికి ఇరవై నుంచి నూట వరకూ మెసేజ్‌లు వస్తుండటం ఆపరేటర్లను తీవ్ర కలవరపాటుకు గురి చేస్తోంది. కొన్ని సందేశాలలో లాగిన్ 'విజయవంతమైందని' కూడా కనిపిస్తుండటంతో, వారిలో భద్రతా భయాలు రెట్టింపు అయ్యాయి.

## గుర్తు తెలియని ప్రయత్నాలతో ఆపరేటర్లకు వరుస మెసేజ్‌లు

ఈ సమస్య ఒక్క ప్రాంతానికే పరిమితం కాలేదు. ఖమ్మం, నిజామాబాద్, నల్గొండ, మెదక్, నాగర్ కర్నూల్, కరీంనగర్ వంటి అనేక జిల్లాల్లోని ఆపరేటర్లు ఇటువంటి సంఘటనలను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గతంలో అరుదుగా గమనించిన ఈ లాగిన్ ప్రమేయాలు, ఇప్పుడు ప్రతిరోజూ ఇదే మాదిరిగా కొనసాగడం ఆపరేటర్లలో గణనీయమైన మానసిక ఒత్తిడిని పెంచింది.

## ఆపరేటర్ల గోప్యతపై పెరిగిన అనుమానాలు

ఆధార్ కేంద్రాల ఆపరేటర్ల బయోమెట్రిక్ ఆధారాలు అత్యంత సున్నితమైనవిగా పరిగణించబడతాయి. వీటిని ఎవరైనా దుర్వినియోగం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ ఐడీని ఉపయోగించి ఇతర రాష్ట్రాలు లేదా ప్రాంతాల్లో ఆధార్ కార్డులు జారీ చేసే పరిస్థితి తలెత్తితే, ఆపరేటర్లు చట్టపరమైన చిక్కుల్లో పడే ప్రమాదం ఉంది. ఫేక్ గుర్తింపులతో ఉగ్రవాదులు లేదా నేరగాళ్లు ఆధార్ పొందేందుకు ఈ లోపాలు దారితీస్తాయేమోనని భయాందోళన కూడా పెరుగుతోంది.

## సాంకేతిక లోపమా? లేక ప్రణాళికాబద్ధమైన దుశ్చర్యలా?

ఈ లాగిన్ సందేశాలు సాంకేతిక లోపం కారణంగా వస్తున్నాయా లేక ఎవరైనా ఉద్దేశపూర్వకంగా లాగిన్‌లను హ్యాక్ చేయడానికి ప్రయత్నిస్తున్నారా అనే అనుమానాలు ఆపరేటర్లలో ఉన్నాయి. ఈ ప్రయత్నాలు నిరవధికంగా, ముఖ్యంగా అర్ధరాత్రి తర్వాతే జరుగుతుండడం వెనుక ఏదైనా ప్రణాళిక ఉండవచ్చని వారు భావిస్తున్నారు.

## భద్రతా లోపాలపై యూఐడీఏఐ అధికారులకు ఆపరేటర్ల విజ్ఞప్తి

ఖమ్మం జిల్లా ఆపరేటర్‌కు పద్దెనిమిది రోజులుగా నిరంతరంగా మెసేజ్‌లు రావడం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. హైదరాబాద్‌కు చెందిన ఒక ఆపరేటర్‌కి ఆరు రోజుల్లో 200కు పైగా లాగిన్ మెసేజ్‌లు, కామారెడ్డి జిల్లా ఆపరేటర్‌కు నెల రోజులుగా రోజుకు 30 సందేశాలు వస్తున్నాయి. యూఐడీఏఐ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేకపోవడంపై ఆపరేటర్లు తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. మీసేవ కమిషనర్ దృష్టికి కూడా ఈ సమస్య వెళ్లినప్పటికీ పరిష్కారం మాత్రం కనిపించడం లేదని వారు వాపోయారు.

## భద్రతా విభాగం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్

ఆధార్ సేవలు కోట్లాది మంది ప్రజల సమాచారానికి సంబంధించినవి. ఈ నేపథ్యంలో ఆపరేటర్ల లాగిన్ భద్రత లోపిస్తే, ప్రజలందరికీ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కాబట్టి, యూఐడీఏఐ అధికారులు తక్షణమే విచారణ చేపట్టి, సమస్యపై స్పష్టతనివ్వడంతో పాటు, ఆపరేటర్ల భద్రతను బలోపేతం చేసే చర్యలు చేపట్టాలని బాధితులు కోరుతున్నారు.



# యస్.బి.ఐ.టికు ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డ్

**ఖమ్మం, మహా:** ఐ.టి.సి అకాడమీ ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బ్రిడ్జ్ కార్యక్రమంలో 2025 వ వార్షిక సంవత్సరానికి గాను స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలకు ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డ్ అందుకుందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. గురువారం హైదరాబాద్ లో నిర్వహించిన బ్రిడ్జ్ 2025 కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్ర ఐ.టీ. శాఖ మంత్రి పళనివేల్ త్యాగరాజన్ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం మూడు కళాశాలలను మాత్రమే ఎంపిక చేయగా, తమ కళాశాల మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. ఉన్నత విద్యా ప్రమాణాలలో విప్లవాత్మక మార్పులు రూపొందించినందుకు గాను ఈ అవార్డుకు కళాశాల ఎంపికైనట్లు తెలిపారు. డిజిటల్ విద్యను అందించడం, దిగ్గజ కంపెనీలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం, ఇన్నోవేషన్ సెల్ ఏర్పాటు చేయడం, రీసెర్చ్ కు పెద్ద పీట వేయడం వంటి విప్లవాత్మక మార్పులు అందించడం ద్వారా తమ కళాశాల రాష్ట్ర స్థాయిలో గుర్తింపును సాధించిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఐ.సి.టి. అకాడమీ సహకారంతో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక రంగాలలో శిక్షణను ఇప్పించుటలో, అధ్యాపకులకు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యా వ్యవస్థలో మార్పులు సాధించడం ద్వారా కళాశాల ఈ అవార్డును అందుకున్నదని కళాశాల వైస్ చైర్మన్ శ్రీ చైతన్య అభిప్రాయపడ్డారు. గత సంవత్సరంలో ప్రతిష్టాత్మక అటానమస్ మరియు న్యాక్ ఏం హెూదా కళాశాలకు వచ్చాయని ఈ సంవత్సరం ఐ.బి.యమ్. అవార్డుతో పాటు ఐ.సి.టి. అవార్డు దక్కించుకోవడం ఎంతో గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ అభిప్రాయపడ్డారు. తమ కళాశాలకు ఈ గుర్తింపును అందించడానికి సహకరించిన ఐ.టి.సి. అకాడమీ స్టేట్ హెడ్ బి. గోపాల్, రిలేషన్ షిప్ మేనేజర్ షేక్ గౌస్ పాషా కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా? జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రికెటర్లకు అద్భుత అవకాశం!

**ఖమ్మం సిటీ, మహా:** తెలంగాణ రాష్ట్రంలోని క్రికెటర్లలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి, ముఖ్యంగా గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించడానికి తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ చారిత్రక తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించడానికి సిద్ధమైంది. ఈ మెగా ఈవెంట్ కోసం, రాష్ట్రంలోని ఐదు జోన్ల నుంచి మొత్తం 30 జట్లను ఎంపిక చేయనున్నట్లు టి సి ఏ ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, వీరేష్ గౌడ్ తెలిపారు. ఇందులో భాగంగా ఈస్ట్ జోన్ (ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట తదితర జిల్లాలు) కు సంబంధించిన ఓపెన్ సెలక్షన్స్ నవంబర్ 18న ఉదయం 9 గంటల నుండి ఖమ్మం జిల్లాలోని వేపకుంట్ల గ్రామంలోని ఎస్.ఎస్. క్రికెట్ గ్రౌండ్‌లో మొదలవుతాయని వారు విలేకరుల సమావేశంలో ప్రకటించారు. టీసీయే నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న నిజమైన ప్రతిభావంతులైన ఆటగాళ్లకు రాష్ట్ర స్థాయి పోటీల్లో తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశమే ఈ జోన్ సెలక్షన్‌ల ప్రధాన ఉద్దేశమని చెప్పారు. టోర్నమెంట్ కోసం మొత్తం ఐదు జోన్ల నుంచి జట్లు ఎంపిక చేసి తుది గోల్డ్ కప్ పోటీలు



నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈస్ట్ జోన్ పరిధిలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, కోదాడ, మహబూబాబాద్, వరంగల్, భూపాలపల్లి, ములుగు, పరకాల, హనుమకొండ, స్టేషన్ ఘన్‌పూర్ జిల్లాలు ఉంటాయి. ఈ జిల్లాల నుంచి ఆరు జట్లను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌కు పంపనున్నట్టు అధికారులు తెలిపారు. ఈస్ట్ జోన్ ఎంపికలు నవంబర్ 18వ తేదీ ఉదయం 9 గంటలకు ఖమ్మం జిల్లా వేపకుంట్ల గ్రామంలోని ఎస్ఎస్ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రారంభమవుతాయని టి.సి.ఏ ప్రకటించింది. పాల్గొనే ఆటగాళ్ల వయస్సు నిర్ధారణ కోసం ఆధార్ కార్డు, పాన్ కార్డు లేదా పదో తరగతి మెమో తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. తెలంగాణ గోల్డ్ కప్ టోర్నమెంట్‌కు సంబంధించిన తుది షెడ్యూల్‌ను నవంబర్ చివరి వారంలో విడుదల చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఐదు జోన్ల నుంచి ఎంపికయ్యే మొత్తం 30 జట్లు ఈసారి టోర్నమెంట్‌లో పోటీ పడనున్నాయి. సెలక్షన్‌కు సంబంధించిన వివరాలకు క్రింది నంబర్లను సంప్రదించవచ్చని టి.సి.ఏ సూచించింది: 9848882551, 7989134190

FOLLOW: @ANNTELUGU
14-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# మధిర స్టేషన్‌లో స్వస్థల పోస్టింగ్ వివాదం

- మహిళా హెచ్‌సీ నియామకంపై ప్రశ్నలు
- పోలీస్ ఉద్యోగంలో రాజకీయ ప్రభావమా?
- పబ్లిక్ రికార్డుల్లో మార్పులతో కొత్త సందేహాలు
- మధిర హెచ్‌సీ పోస్టింగ్‌పై స్పష్టత ఇవ్వాలంటూ డిమాండ్

**ఖమ్మం,మహా:** మధిర రూరల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఓ మహిళా హెడ్ కానిస్టేబుల్ (హెచ్‌సీ) నియామకం ఇప్పుడు ఈ ప్రాంతంలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఆమె స్వస్థలం మధిర మండలం కావడంతో, తమ సొంత ప్రాంతంలోనే ఆమెకు పోస్టింగ్ ఇవ్వడం అనేది పోలీస్ సర్వీస్ రూల్స్‌కు విరుద్ధం కాదా అనే ప్రశ్నలు స్థానికంగా బలంగా వినిపిస్తున్నాయి. దీనికి తోడు, సదరు హెచ్‌సీ భర్త స్థానిక రాజకీయాల్లో చురుకుగా ఉండటంతో, స్టేషన్ వ్యవహారాలు, కేసుల విచారణల్లో ఆయన రాజకీయ ప్రభావం ఏమైనా పడుతుందా అన్న తీవ్ర అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై ఉన్నతాధికారులు పారదర్శక విచారణ జరపాలని మధిర ప్రజలు కోరుతున్నారు.

### సొంత ఊరిలో పోస్టింగ్.. నిబంధనల ఉల్లంఘనేనా?

పోలీస్ శాఖలో ఉన్న అంతరంగిక నిబంధనల ప్రకారం, అధికారులు, సిబ్బంది తమ స్వస్థలాల్లో కానీ, బంధువులు, కుటుంబ సభ్యులు రాజకీయ ప్రభావం చూపగలిగే ప్రాంతాల్లో కానీ విధులు నిర్వహించకూడదు. ఇది ఎప్పటినుంచో ఉన్న ప్రాథమిక సూత్రం. ఎందుకంటే, ఇలాంటి పరిస్థితుల్లో తమ పనిలో పక్షపాతం చూపడానికి, లేదా రాజకీయ ఒత్తిడికి లోనవడానికి అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతారు. మధిర మండలానికి చెందిన మహిళా హెచ్‌సీకి మధిర రూరల్ స్టేషన్‌లోనే పోస్టింగ్ ఇవ్వడం ఈ నిబంధనను అతిక్రమించడమేనని స్థానికులు బలంగా నమ్ముతున్నారు.




### భర్త రాజకీయ పలుకుబడితో ఇబ్బందులు?

సదరు హెచ్‌సీ భర్త మధిర ప్రాంతంలో ప్రభావశీలుడైన రాజకీయ నేత కావడంతోనే ఈ నియామకంపై అనుమానాలు మొదలయ్యాయి. స్టేషన్‌లో నమోదయ్యే ఫిర్యాదులు, ముఖ్యంగా రాజకీయంగా సున్నితమైన కేసుల విషయంలో, రాజకీయ ఒత్తిడికి లోనై తటస్థంగా విచారణ జరగడం కష్టమనే వాదనలు వినిపిస్తున్నాయి. కొన్ని గ్రామీణ వర్గాలైతే, "ఏ కేసు వివరాలైనా ఆ నాయకుడికి ముందుగానే చేరిపోతున్నాయి" అని ఆరోపిస్తున్నాయి. పోలీసు వ్యవస్థపై ప్రజా విశ్వాసం నిలబడాలంటే, రాజకీయాల నుంచి వ్యవస్థ దూరంగా ఉండాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

### రికార్డుల మార్పుపై అనుమానాలు

ఈ వ్యవహారం నడుస్తుండగానే, సంబంధిత మహిళా అధికారికి సంబంధించిన పబ్లిక్ సర్వీస్ రికార్డులలో ఇటీవల కొన్ని మార్పులు జరిగినట్లు సమాచారం. ఈ మార్పులు ఎందుకు జరిగాయి, వాటి ఉద్దేశం ఏమిటి అనే దానిపై అధికారులు స్పష్టత ఇవ్వకపోవడంతో స్థానికుల్లో మరింత అనుమానం పెరిగింది. రికార్డుల్లో మార్పులు "సాధారణ పరిపాలనా సవరణలు" అని అధికారులు చెబుతున్నప్పటికీ, పారదర్శకత లేకపోతే ప్రజల సందేహాలు తొలగవని డిమాండ్ చేస్తున్నారు.

### విచారణ జరిపి స్పష్టత ఇవ్వండి

మధిర రూరల్ పోలీస్ స్టేషన్ గతంలో మంచి పనితీరు కనబరిచి "ఉత్తమ స్టేషన్"గా గుర్తింపు పొందింది. అయినప్పటికీ, కీలక నియామకాల విషయంలో పారదర్శకత లోపిస్తే, ఎంత మంచి ఫలితాలు వచ్చినా ప్రజా విశ్వాసం దెబ్బతింటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం తలెత్తిన ఈ వివాదంపై జిల్లాలోని ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని, ఈ నియామకం రూల్స్‌కు అనుగుణంగా జరిగిందో లేదో సమగ్రంగా విచారణ జరపాలని మధిర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నివేదికను ప్రజలకు అందుబాటులో ఉంచడం ద్వారానే పోలీసు వ్యవస్థపై నమ్మకం నిలబడుతుందని వారు కోరుతున్నారు.

# రైల్వే ఎస్పీ ఆకస్మిక తనిఖీ



**ఖమ్మం, మహా:** సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ శ్రీమతి చందన దీప్తి ఈరోజు ఖమ్మం రైల్వే పోలీస్ స్టేషన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా స్టేషన్‌లో ఉన్న వివిధ రికార్డులు, కేసులకు సంబంధించిన పత్రాలు పరిశీలించారు. రైల్వే పరిధిలో జరుగుతున్న నేరాలపై సమాచారం తీసుకున్నారు. రైల్వే ప్రయాణికుల భద్రతపై మరింత దృష్టి పెట్టాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. సిబ్బంది సంక్షేమంపై వివరాలు తెలుసుకొని అవసరమైన సూచనలు ఇచ్చారు. ప్రజల కోసం పనిచేసి వారి విశ్వాసాన్ని గెలుచుకోవడం ద్వారా పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో కాజీపేట రైల్వే డిఎస్పి శ్రీ కృపాకర్, ఖమ్మం రైల్వే పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి అంజలి పాల్గొన్నారు.

# ప్రతి పేదింటికి వెలుగులు తెచ్చే ప్రజా ప్రభుత్వం



**నేలకొండపల్లి, నవంబర్ 13 మహా:** రాష్ట్రంలో ప్రతి పేదింటికి వెలుగులు తెచ్చే దిశగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఆయన నేలకొండపల్లి మండలంలో పర్యటించి మంగాపురం తండా, బుద్దారం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మంగాపురం తండాలో ?30 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి, గత 20 నెలల్లో ?57 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామని తెలిపారు. మంగాపురం–నాచేపల్లి మధ్య ?4.50 కోట్లతో బీటీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని, రావిగూడెం%–మంగాపురం తండా మధ్య ?2.22 కోట్లతో బీటీ రోడ్డు పనులు పూర్తయ్యాయని వివరించారు. అదనంగా ?7 లక్షలతో అంగన్‌వాడీ భవనం నిర్మాణం కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. మొత్తం మంగాపురం తండా అభివృద్ధికి ?7.65 కోట్ల నిధులు మంజూరు చేశామని వెల్లడించారు. బుద్దారం గ్రామంలో ?26 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించామని, నేలకొండపల్లి%–%గంద్రాయి బీటీ రోడ్డు పై ?7 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పూర్తి చేశామని చెప్పారు. గత 22 నెలల్లో బుద్దారం గ్రామాభివృద్ధికి మొత్తం ?12.24 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. రెండు లక్షల వరకు పంట రుణమాఫీ పూర్తయిందని, రైతులకు మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు క్వింటాల్‌కు ?500 బోనస్ అందిస్తున్నామని చెప్పారు. రైతు భరోసా కింద ?9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్‌లో సన్నబియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం పేదల గృహ నిర్మాణ పథకాలను విస్మరించిందని విమర్శించిన మంత్రి, ప్రజా ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ మూడు విడతల్లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎర్రయ్య పాల్గొన్నారు.



# ఖమ్మంలో ఇంటి లాటరీ స్కామ్ భగ్నం

## తల్లితో పాటు ఇద్దరు కొడుకులపై కేసు!

**ఖమ్మం, మహా:** ఖమ్మం పట్టణంలో సంచలనం సృష్టించిన ఇంటి లాటరీ కుంభకోణాన్ని అర్బన్ పోలీసులు ఛేదించారు. కృష్ణవేణి అనే మహిళ తన ఇద్దరు కుమారులతో కలిసి ప్రభుత్వ అనుమతి లేకుండా, చట్ట విరుద్ధంగా లాటరీ పద్ధతిలో ఇంటిని అమ్మకానికి పెట్టినట్లు గుర్తించారు. ఈ మోసం గురించి స్థానికులు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఖమ్మంలోని ఆమెకు చెందిన 130 చదరపు గజాల ఇంటిని సుమారు రూ. 25 లక్షలకు విక్రయించాలని కృష్ణవేణి నిర్ణయించుకుంది. అయితే, ఈ ఇంటిని సాధారణంగా అమ్మకుండా, ఒక్కో టోకెన్‌ను రూ. 250 చొప్పున అమ్మి, లాటరీ ద్వారా గెలిచిన వారికి ఇస్తామని ప్రచారం చేసింది. తక్కువ సమయంలో పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతోనే ఈ అక్రమ పథకాన్ని తీసుకొచ్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ వింత ప్రకటన స్థానికులకు అనుమానం కలిగించడంతో వారు వెంటనే అర్బన్ పోలీసులను ఆశ్రయించారు. స్థానికుల ఫిర్యాదు ఆధారంగా అర్బన్ పోలీసులు వెంటనే విచారణ మొదలుపెట్టారు. సీఐ భాను ప్రకాశ్ తెలిపిన వివరాల ప్రకారం, కృష్ణవేణి, ఆమె కుమారులు సాయి, సైదులు ఈ లాటరీ పథకాన్ని నడుపుతున్నారని తేలింది. అనుమతి లేకుండా ఇలాంటి పథకాలు అమలు చేయడం, అమాయక ప్రజలను మోసం చేయడం చట్టరీత్యా తీవ్రమైన నేరంగా పోలీసులు కేసు నమోదు చేశారు.

## ప్రజలకు పోలీసుల సూచన

ఈ ఘటన నేపథ్యంలో ఖమ్మం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. లాటరీల పేరుతో ఆస్తులను లేదా ఇతర వస్తువులను అమ్మడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ఏదైనా ఆస్తి కొనుగోలుకు సంబంధించి అనుమానాస్పద ప్రకటనలు లేదా లాటరీ, చిట్టీల పేరుతో డబ్బు వసూలు చేసే ప్రయత్నాలు మీ దృష్టికి వస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని, చట్టపరమైన రక్షణ లేని ఇలాంటి మోసపూరిత పథకాలకు ప్రజలు దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. ఈ కేసుపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు

# ఏజెన్సీ గౌడులకు సొసైటీ హక్కులు పునరుద్ధరించాలి

## పినపాక గౌడ సంఘం మండల అధ్యక్షుడు కొంపెల్లి మల్లేష్ గౌడ్



**పినపాక, మహా:** ఏజెన్సీ గౌడు లకు సొసైటీ హక్కులు పునరుద్ధరించాలి అని పినపాక గౌడ సంఘం మండల అధ్యక్షుడు కొంపెల్లి మల్లేష్ గౌడ్ కోరారు. మండల పరిధి గోపాలరావు పేట గ్రామంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. పినపాక మండలం ఏజెన్సీ ప్రాంతాల్లో తరతరాలుగా తాడిచెట్టు ఆధారంగా జీవనోపాధి కొనసాగిస్తున్న గౌడ సోదరులు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 1/70 యాక్ట్ అమలులోకి వచ్చిన తర్వాత గౌడ సోదరులు తమ సొసైటీ హక్కులను కోల్పోయి, ప్రభుత్వ సబ్సిడీలు మరియు ప్రమాద బీమా 50 సంవత్సరాలు నిండినటువంటి గౌడులకు పెన్షన్ వంటి ప్రయోజనాల నుండి దూరమయ్యారని గీతా కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గౌడ సోదరులు తాడిచెట్టు పైనే తమ జీవనాధారాన్ని కొనసాగిస్తున్నప్పటికీ, చెట్టు పైనుండి పడిపోయి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి వికలాంగులుగా మారిన వారికి ప్రభుత్వ నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందడం లేదని వారు తెలిపారు. సేఫ్టీ కిట్లు మాత్రమే కొంతమందికి ఇచ్చి చేతులు ద. ఏజెన్సీ ప్రాంతంలోని గీతా కార్మికుల గౌడ సొసైటీలు లేనందున ప్రమాద బీమా నిధుల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడంతో అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం బార్‌షాప్ టెండర్లలో గౌడ సోదరులకు 15 శాతం కేటాయించినప్పటికీ, ఏజెన్సీ ప్రాంతంలోని గౌడులకు బార్ షాపులకు టెండర్లు వేసే అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేసారు ఏజెన్సీ ప్రాంతంలోని గౌడులకు కూడా బార్ షాప్ టెండర్లను అవకాశం కల్పించాలని గౌడ సోదరులు కోరుతున్నారు. "ఏజెన్సీ ప్రాంతాల్లో గౌడ సోదరులకు న్యాయం జరగాలంటే సొసైటీ హక్కులు పునరుద్ధరించాలి, ప్రమాద బీమాకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి," అని కొంపెల్లి మల్లేష్ గౌడ్ ప్రభుత్వాన్ని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులను కోరారు.

FOLLOW: @ANNTELUGU
14-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేసిన ప్రభుత్వం

- సర్వీసులో కొనసాగాలంటే టెట్ అర్హత అవసరం
- సుప్రీంకోర్టు సూచనలతో కొత్త నిబంధనలు
- రాష్ట్రంలో వేలాదిమంది టీచర్లపై ప్రభావం

**ఖమ్మం బ్యూరో, మహా:** తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయులపై కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు సర్వీసులో కొనసాగాలన్నా, ప్రమోషన్లు పొందాలన్నా తప్పనిసరిగా టెట్ అర్హత సాధించాల్సిందే. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో రాష్ట్ర విద్యాశాఖ టెట్ నిబంధనల్లో మార్పులు చేసింది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని అనేక మందిపై ప్రత్యక్ష ప్రభావం చూపనుంది.

## టెట్ తప్పనిసరి చేసిన ప్రభుత్వ నిర్ణయం

ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం పెద్ద మార్పును తీసుకొచ్చింది. ఇకపై టెట్‌లో అర్హత సాధించకపోతే ఉద్యోగం కొనసాగించడం కష్టమవుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ విషయానికి సంబంధించి ఉత్తర్వులు శుక్రవారం విడుదల చేయనుంది.

## సుప్రీంకోర్టు తీర్పుతో మారిన నిబంధనలు

సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పులో ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులంతా తప్పనిసరిగా టెట్ పాస్ కావాలని చెప్పింది. దీనిని అనుసరించి విద్యాశాఖ నిబంధనలను సవరించింది. ముఖ్యంగా 2009 సంవత్సరం తర్వాత పనిచేయడం ప్రారంభించిన దాదాపు 30 వేలమంది ఉపాధ్యాయులకు ఈ కొత్త నిబంధనలు వర్తించనున్నాయి.

## రెండు సంవత్సరాల్లోనే టెట్ అర్హత అవసరం

విద్యాశాఖ నిర్ణయం ప్రకారం రాబోయే రెండు సంవత్సరాల్లో సర్వీసులో ఉన్న ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా టెట్‌లో అర్హత సాధించాలి. లేకపోతే వారి ఉద్యోగ స్థిరత్వం, ప్రమోషన్లు ప్రభావితమవుతాయి. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల్లో ఆందోళనతో పాటు టెట్‌పై దృష్టి పెట్టాలని భావన పెరుగుతోంది.

## రెండో విడత టెట్ నోటిఫికేషన్ విడుదల

గురువారం విద్యాశాఖ కొత్త టెట్ నోటిఫికేషన్‌ను ప్రకటించింది. నవంబర్ 15 తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుంది. నవంబర్ 29 తేదీన దరఖాస్తుల స్వీకరణ ముగుస్తుంది. జనవరి 3 తేదీ నుంచి 31 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ సంవత్సరంలో ఇది రెండోసారి విడుదల చేసిన టెట్ నోటిఫికేషన్ కావడం ప్రత్యేకత.

## ఉపాధ్యాయుల ఉద్యోగాల కోసం టెట్ కీలకం

ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులంతా తమ ఉద్యోగాలు కొనసాగించాలంటే తప్పనిసరిగా టెట్ పాస్ కావాల్సిందే. సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇవ్వడంతో ఉపాధ్యాయులందరు ఈ పరీక్షకు సిద్ధమవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలామంది ఇప్పటికే ఈ పరీక్ష కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.